క్లుప్తంగా

రైతులకు సహకార రుణాలు



జెండాను ఆవిష్కరించిన సూరిబాబు

కొయ్యూరు: సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు సులభతరమైన పద్ధతిలో రుణాలు అందుజేస్తున్నట్టు మండల పీఏసీఎస్ అధ్యక్షుడు సుమర్ల సూరిబాబు అన్నారు.71వ అఖిల భారత సహకార వారోత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని బుధవారం ఆయన కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కించారు.ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైతులకు సేవలు అందించంతో సహకార సంఘాలు ముందంజలో ఉన్నాయన్నారు. తక్కువ వడ్డీతో రైతులకు రుణాలు ఇస్తున్నామన్నారు.ప్రతీ రైతు విధిగా సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. లక్ష రూపాయల లోపు రుణాలకు వడ్డీ లేదన్నారు. సీఈవో సత్యనారాయణ, సిబ్బంది రాము,సత్యనందం పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు



విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్

చింతూరు: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకుడు జమాల్‌ఖాన్ బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవడం ద్వారా తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలని సూచించారు. అనంతరం పాఠశాలలో లాంగ్‌జంప్ కోర్టును ప్రారంభించారు. ఎంఈవో లక్ష్మీనారాయణ, విద్యా కమిటీ చైర్మన్ జిక్రియా, ప్రధానోపాధ్యాయుడు సుబ్బయ్య, ట్రస్టు నిర్వాహకులు ఇమ్రాన్‌ఖాన్, సుభానీ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

కొయ్యూరు: మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల బాలురు-2లో బుధవారం రాజేంద్ర పాలెం వైద్య సిబ్బంది వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వార్డెన్ దుమంతి వేణు విద్యార్థుల ఆరోగ్య వివరాలను వైద్య సిబ్బందికి వివరించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. మరగబెట్టిన నీటిని తాగాలని సూచించారు. వైద్య సిబ్బంది చెల్లయమ్మ, శ్రావణి, మహిళా పోలీసు నారాయణమ్మ పాల్గొన్నారు.

వైభవంగా సాయిబాబా పల్లకిసేవ



పల్లకిసేవలో చిన్నారుల కోలాటం

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని సాయిబాబా మందిర వార్షికోత్సవం నేపథ్యంలో బుధవారం బాబావారి పల్లకిసేవ (ఊరేగింపు) వైభవంగా జరిగింది. కార్యక్రమంలో చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది. పల్లకిసేవలో భక్తులు తరలివచ్చి భజనలు చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయప్రాంగణంలో గురువారం భారీ అన్నసమారాధన నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయంలో శుక్రవారం బాబావారికి క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని, అధిక సంఖ్యలో భక్తులు తరలిరావాలని కోరారు.

ఘనంగా పడమటమ్మ సారె ఊరేగింపు

కశింకోట : బుధవారం పడమటమ్మ తల్లి సారె ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ నెల 17న విసన్నపేటలో అమ్మవారి వార్షికోత్సవం జరగనుంది. దీన్ని పురస్కరించుకుని ఆనవాయితీగా సారె ఊరేగింపు జరిపారు. అమ్మవారి భక్తులు, మహిళలు వివిధ రకాల పిండి వంటలను పళ్లాల్లో తీసుకువచ్చి కస్పావీధిలోని అమ్మవారి ఆలయంలో నివేదించి పూజలు చేశారు. అనంతరం సారె, పడమటమ్మ వారి విగ్రహంతో పాటు ఊరేగింపు జరిపారు. ఈ సమయంలో స్థానికులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. వైఎస్సార్‌సీపీ అనకాపల్లి పార్లమెంటు పరిశీలకుడు దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.



మినుములూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నేత రాంబాబు, ప్రజాప్రతినిధులు



లివిటిపుట్టులో పల్లెనిద్ర చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



అన్నవరంలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ బాలయ్య

ప్రజల చెంతకే ప్రభుత్వ పాలన



లక్కొండ సచివాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం తదితరులు



ధాన్యంపాలెంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న మండల జేసీఎస్ కన్వీనర్ మోహన్



తంటికొండలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు, ప్రజాప్రతినిధులు



చిడుమూరులో సంక్షేమం పథకాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



దేవరాపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న నేతలు



జామిగుడలో పర్యటిస్తున్న నాయకులు

పాడేరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు లక్షలాది రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసి వారి యొక్క జీవన ప్రమాణాలు పెంచేందుకు దోహదపడిందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు చెప్పారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు పాడేరు మండలం మినుములూరు గ్రామ సచివాలయం పరిధిలోని మినుములూరు, బంగారుమెట్ట గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మినుములూరు గ్రామ సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ప్రజల చెంతకే ప్రభుత్వం పాలన అందిస్తోందని, అర్హతే ప్రామాణికంగా పథకాలను అమలుచేస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వనుగుపల్లి పంచాయతీ బంగారుమెట్ట గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, సర్పంచ్‌లు లంకెల చిట్టమ్మ, ముచ్చల మీనా, వంతాల రాంబాబు, వనుగు బసవన్నదొర, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పి.సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు దశమూర్తి, గ్రామ సచివాలయ కన్వీనర్లు కన్నాపాత్రుడు, కామేశ్వరరావు, చిలకమ్మ, నాయకులు నాగరాజు, బొంజుబాబు, ఆనంద్, మహేష్, రాజు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని దేవరాపల్లి సచివాలయం పరిధిలో బుధవారం స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు శివరత్నం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి మళ్లీ సీఎంగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. దేవరవాపల్లి సచివాలయం పరిధిలో బుధవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, పీఏసీఎస్ చైర్ పర్సన్ వసుపరి ప్రసాద్, మాజీ జడ్పీటీసీ మత్స్యరాజు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలోని అన్నవరంలో బుధవారం జరిగిన పల్లెనిద్ర, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాల్లో ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, నేతలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, అన్నవరం సర్పంచ్ సన్యాసిరావు, నాయకులు మల్లేశ్వరరావు, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

చింతూరు: మండలంలోని చిడుమూరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సవలం అమల మాట్లాడుతూ ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతుండడంతో ప్రతి ఒక్కరూ మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కావాలని కోరుకుంటున్నారన్నారు. వైస్ ఎంపీపీ యడమ అర్జున్, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, కోట్ల కృష్ణ, పీసం రామయ్య, బొక్కిలి రామారావు, కాక సీతారామయ్య, దేవయ్య, మురళి, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

గంగవరం: లక్కొండ, దొరమామిడిలో పల్లెకు పోదాం, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం మాట్లాడుతూ ప్రభుత్వం గడప గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తోందన్నారు. వైస్ ఎంపీపీ గంగాదేవి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ అప్పలరాజు, కోఆప్షన్ సభ్యుడు కెఎస్.ప్రభాకర్, ప్రజలకు వివరించారు. లక్కొండ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. నాయకులు ఏడుకొండలు, ఏసు, కృష్ణ, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని మారుమూల జామిగుడ గ్రామ సచివాలయం పరిధిలోని జామిగుడ, గుంజివాడ, చింతలవీధి గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, నాయకులు జర్సింగి బాలంనాయుడు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లంగి ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ కూడ బొంజుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు వంతాల ఆనందరావు, వైస్ ఎంపీపీ కొర్రా రాజుబాబు, సర్పంచ్ కాతారి సురేష్‌కుమార్. నాయకులు సింహాచలం, ధనలక్ష్మి, అప్పారావు, అజయ్‌కుమార్, పద్మనాభం, బాలరాజు, గంగాభవానీ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: పోతంగి పంచాయతీ లివిటిపుట్టులో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి వైఎస్సార్‌సీపీ నాయకులు పల్లెనిద్ర చేశారు.అనంతరం గ్రామంలో పర్యటించి, సంక్షేమ పథకాల అమలుతీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు మల్లేశ్వరరావు, జగ్గునాయుడు, నాయకులు శ్రీరాములు, సింహాచలం, కృష్ణారావు, వినోద్, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: ధాన్యంపాలెంలో మండల జేసీఎస్ కన్వీనర్ నక్కా మోహన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీటీసీ కురసం అమ్మాజీ, సర్పంచ్ ఈకా వెంకయ్యమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: తంటికొండ గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ కొంగర మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు ఆవుగడ్డ నిర్మలాదేవి, వైస్ సర్పంచ్ పల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిర్సాముండా జయంతి



బిర్సాముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు,చిన్నారులు



చింతపల్లిలో మాట్లాడుతున్న డీఎల్‌వో వ్యవస్థాపకుడు చెండా ఏలియా



బిర్సా ముండా చిత్ర పటానికి పూలమాలలు వేస్తున్న నాగేశ్వరరావు

సాక్షి, పాడేరు/అరకులోయ రూరల్/ముంచంగిపుట్టు/చింతపల్లి రూరల్/గూడెం కొత్తవీధి/వై.రామవరం/ఎటపాక: ఆదివాసీ ఉద్యమ యోధుడు భగవాన్ బిర్సాముండా జయంతి వేడుకలను అల్లూరి జిల్లాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా భారీ ర్యాలీలు చేశారు. బిర్సాముండా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ పాలకుల ఆరాచకానికి వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందరాన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమసమాజమార్పుకు ఉన్న చట్టాలు హక్కులను కాపాడుకునేందుకు ముందడుగు వేయాలన్నారు. ఆయన ఉద్యమ స్ఫూర్తితో ఆదివాసీలు హక్కుల సాధనకై ఉద్యమించాలన్నారు.విద్యార్థుల వేషధారణ ఆకట్టుకుంది. ఏకలవ్య పౌండేషన్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు ఇన్‌చార్జి సత్యనారాయణ, కో ఆర్డినేటర్ సింహాద్రి, సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, బిర్సాముండా కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు వనుగు శేషాద్రి,దండకారుణ్య విమోచన సమితి(డీఎల్‌వో) ప్రతినిధులు ఏలియా, మాణిక్యం, రంజిత్‌కుమార్, ఏయూ ప్రొఫెసర్ అప్పారావు, కేశ్వరరావు, కాంతారావు, పురుషోత్తం, కామేశ్వరరావు, సీపీఐ నేత సత్తిబాబు, ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఆదివాసీ సంక్షేమ పరిషత్ ప్రతినిధులు శ్రీను, మధు, భాస్కర్, సత్యనారాయణ, కిట్టయ్య, చెల్లమ్మ తదితరులున్నారు.



జీకే వీధిలో బిర్సాముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, గ్రామస్తులు



ముంచంగిపుట్టులో బిర్సా ముండా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



బిర్సాముండా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం



పౌష్టికాహారం స్టాల్‌ను పరిశీలిస్తున్న వైస్ ఎంపీపీ ఆనందరావు, సర్పంచ్ నాగేశ్వరరావు

డుంబ్రిగుడ: మండలంలోని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గుంటసీమ పంచాయతీ కేంద్రంలో బుధవారం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని వైస్ ఎంపీపీ ఆనందరావు, సర్పంచ్ నాగేశ్వరరావు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సుమారు 342 మంది తరలివచ్చారని, వారికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేసినట్టు చెప్పారు. మండల వ్యాప్తంగా నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా చేసి గిరిజనులకు విశేషంగా వైద్య సేవలందించిన వైద్యాధికారి రాంబాబును వైఎస్సార్‌సీపీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. పౌష్టికాహారం స్టాల్‌ను పరిశీలించారు. రంగిలిసింగి సర్పంచ్ లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గణపతి, నాయకులు సింహాచలం, కృష్ణారావు, నరేష్, వినోద్, నాయుడు , సునీల్, బాలాజీ, సంజీవరావు, వైద్యాధికారి రాంబాబు పాల్గొన్నారు.

నాటుకోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి



కోటగరువులో నాటుకోళ్లకు వ్యాక్సిన్ వేస్తున్న పశువైద్యాధికారి వరప్రసాద్

హుకుంపేట: గిరిజన రైతులు పాడి పశువులు పెంపకంతో పాటు కోళ్ల పెంపకంపై దృష్టి పెట్టాలని దీంతో మంచి ఆదాయం లభిస్తుందని బాకురు పశు వైద్యాధికారి డాక్టర్ వరప్రసాద్ తెలిపారు. మండలంలోని రాప పంచాయతీ కోటగరువు గ్రామంలో బుధవారం పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. పశువులు, మేకలు, కోళ్లకు సోకే సీజనల్ వ్యాధులపై పాడిరైతులకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఉన్న సుమారు 200 నాటుకోళ్లకు పౌల్ట్రీ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పాడి పశువులు, మేకలు, కోళ్లకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గిరిజనులు జాగ్రత్తలు పాటించాలన్నారు. పశువులు, మేకలతో పాటు నాటుకోళ్ల పెంపకం ద్వారా మంచి ఆదాయం ఉందన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు కోరాబు నాగలక్ష్మి, పార్టీ మండల యువజన విభాగం కార్యదర్శి కోరాబు వెంకట్, సర్పంచ్ దేవుడమ్మ, నాయకుడు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌కు ఘన స్వాగతం





గవర్నర్ నజీర్‌కు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యేలు చెట్టి పాల్గుణ, కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



గవర్నర్‌కు అల్లూరి ప్రతిమను అందజేస్తున్న డిప్యూటీ సీఎం బూడి, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే పాల్గుణ, ఐటీడీఏ పీవో అభిషేక్



లబ్ధిదారులకు గ్యాస్ స్టవ్‌లు పంపిణీ చేస్తున్న గవర్నర్

సాక్షి, పాడేరు: తొలిసారిగా అరకులోయలో బుధవారం పర్యటించిన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు గిరిజన సంప్రదాయంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. గట్టి బందోబస్తు నడుమ ఆయన పర్యటన సాగింది. థింసా నృత్యాలతో గిరిజనులు స్వాగతం పలికారు.

మాణిక్యం కుటుంబానికి అండగా ఉంటాం



మాణిక్యం మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, నాయకులు

అరకులోయ రూరల్: చిన్నలబుడు పంచాయతీ మాలిసింగరం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మోస్య మాణిక్యం(59) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. సమచారం తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గ్రామానికి వెళ్లి మాణిక్యం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు. పార్టీ పరంగా అండగా ఉంటామన్నారు. శెట్టి అప్పాలు, మండల కన్వీనర్ సంపత్‌కుమార్, వైస్ ఎంపీపీ రామన్న, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్, సర్పంచ్ రమేష్, నాయకులు రంజిత్‌కుమార్, యాసీన్, తిరుపతి, రఘునాథ్, బాబూరావు, సుంద్ర, సత్యనందాం పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



డుంబ్రిగుడ గ్రంథాలయంలో పుస్తకాలు చదువుతున్న విద్యార్థులు



హుకుంపేటలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ర్యాలీ చేస్తున్న విద్యార్థులు



గంగవరంలో ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



వై.రామవరంలో విద్యార్థుల ర్యాలీ

డుంబ్రిగుడ: మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం శాఖ గ్రంథాలయ అధికారి శెట్టి సునీత అధ్యక్షతన పుస్తకాల ప్రదర్శన నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. రోజు గ్రంథాలయానికి వచ్చి చదువుకోవాలన్నారు.

హుకుంపేట: మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయాధికారి వి.మానస ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం క్విజ్, వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించారు.

గంగవరం : స్థానిక శాఖ గ్రంథాలయంలోని పుస్తక ఎగ్జిబిషన్‌ను జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం, వైస్ ఎంపీపీ కుంజం గంగాదేవి, ఎస్ఐ బి.రామకృష్ణ, గ్రంథాలయాధికారి గంగాభవానీ, ఆశ్రమ పాఠశాల పిఇటీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: స్థానిక గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్‌కుమార్, లైబ్రేరియన్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనకు ఉమ్మడి ఖాతా తెరవాలి

తుమ్మపాల : జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకం 4వ విడత నగదు విడుదలకు (2022-23 విద్యా సంవత్సరంలో) చదువు పూర్తి చేసిన విద్యార్థులు ఈ నెల 28న తమ తల్లితో కలిసి ఉమ్మడి ఖాతాను తెరవాలని జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి టి.అజయ్‌బాబు తెలిపారు. సదరు ఖాతా తెరిచేందుకు తల్లి, విద్యార్థి 3 పాస్‌పోర్ట్ సైజు పాటోలు, ఆధార్ కార్డులు, విద్యార్థి ఐడీ కార్డ్ (కాలేజీ ఐడీ) పుట్టిన తేదీ, 10వ తరగతి మార్కుల జాబితా ఉండాలని తెలిపారు. ప్రాథమికంగా విద్యార్థి తర్వాత తల్లి/తండ్రి జాయింట్ అకౌంట్ ఉండాలన్నారు. రెండింటికీ ఆధార్ సీడింగ్ అవసరం లేదని, ఉమ్మడి ఖాతాలో ఎటువంటి డెబిట్ కార్డ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ సౌకర్యం ఉండకూడదన్నారు. ఉమ్మడి ఖాతా తెరిచిన తర్వాత విద్యార్థులు నవంబర్ 24వ తేదీలోపు నవశకం పోర్టల్‌లో వివరాలను పొందుపరచాలన్నారు. ఎస్సీ విద్యార్థులు చివరి సంవత్సరపు ఉమ్మడి ఖాతా తెరవనవసరం లేదని తెలిపారు.

అర్హులకు ఉచిత గ్యాస్ కనెక్షన్



మాట్లాడుతున్న తహసీల్దార్ అప్పలస్వామి

జి.మాడుగుల: ఉజ్వల పథకం కింద అర్హులైన వారందరికీ ఉచిత గ్యాస్ కనెక్షన్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని, సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.అప్పలస్వామి తెలిపారు. జీసీఎంఎస్ బ్రాంచి ఐకేపీ, తహసీల్దార్ కార్యాలయల అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అప్పలస్వామి మాట్లాడుతూ ఉన్నతి పథకంపై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. గ్రామాల్లో ఇప్పటి వరకు గ్యాస్ పొందని కుటుంబంలో మహిళ పేరుతో దరఖాస్తు చేసుకుంటే ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్ మంజూరు చేయనున్నట్టు తెలిపారు. గ్యాస్ కనెక్షన్ కోసం రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ,2 పాస్‌పోర్టు సైజు ఫోటోలు, ఆధార్ లింకై ఫోన్ నంబర్‌తో దరఖాస్తులు అందించాలని సూచించారు. జీసీఎంఎస్ బీఎం కొండన్న, గ్యాస్ గోడౌన్ సూపరింటెండెంట్ మత్స్యరాస రామచంద్ర రాజు, ఏపీఎం సుందరమ్మ తదితరులు పాల్గొన్నారు.